ప్రజాశక్తి

ఆదివారం 05 అక్టోబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం జమ

'ఆటో డ్రైవర్ల సేవలో'ను ప్రారంభించిన సిఎం

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో ప్రారంభించారు. లబ్ధిదారులకు రూ.436 కోట్లను అందించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం డబ్బులు ఖాతాలో పడ్డాయో లేవో చూసుకోవాలని డ్రైవర్లను సిఎం కోరారు. డబ్బులు పడ్డాయంటూ తమ సెల్ ఫోన్లల్లో వచ్చిన బ్యాంక్ మెసేజీలను లబ్ధిదారులు చూపారు. ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుతో సహా డిప్యూటీ సిఎం కె.పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కె.సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఖాకీ షర్టులు వేసుకుని పాల్గొన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం, ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సిపి ఎస్.వి.రాజశేఖర్ బాబు, విఎంసి కమిషనర్ ధ్యాన్ చంద్ర పాల్గొన్నారు.

ఆటోలో ప్రయాణం

సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వేర్వేరు ఆటోల్లో సిఎం చంద్రబాబు ఇంటి వద్ద నుండి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. పథకం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 14 కిలో మీటర్ల మేర ప్రయాణించారు.

సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, వేదికపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బిజెపి అధ్యక్షులు మాధవ్ తదితరులు

కృష్ణాజిల్లాలో 11,316 మందికి రూ.16.97 కోట్లు జమ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో 11,316 మంది డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రూ.16.97 కోట్లను లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శనివారం మచిలీపట్నంలోని టిటిడి కల్యాణ మండపంలో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు సిఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎం నవీన్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని పాల్గొన్నారు.

ఆటో కార్మికులను మోసగించిన కూటమి నేతలు : మాజీ మంత్రి పేర్ని

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆటో కార్మికులకు కూటమి నేతలు ఇచ్చిన హామీలను విస్మరించారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఆయన శనివారం మచిలిపట్నంలో మీడియాతో మాట్లాడుతూ ఆర్‌టిసి డ్రైవర్లకు ఎన్నో హామీలిచ్చారుని, ఇప్పుడు చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు సాధికారిత సంస్థ ఏర్పాటు చేస్తామని, ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేస్తామని, ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు రుణాలు ఇప్పిస్తామని, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. ఆటోలపై చలాన్లు ఉంటే డబ్బులు వేయరా అని పేర్ని నాని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో 2 లక్షల 75 వేల మందికి వాహనమిత్ర అమలు చేశామని చెప్పారు. అలాగే దసరా కానుక పేరుతో ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని ఎపి ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టియు) నేతలు పొలారి, డి.శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు శనివారం మీడియాతో మాట్లాడుతూ తాము చంద్రబాబుకు వినతిపత్రం ఇవ్వడానికి కలెక్టర్‌ను, ఎంఎల్‌ఎ బోండాను కలిస్తే, అనేక షరతులు పెట్టారని విమర్శించారు.

విమానాశ్రయంపై తర్జన భర్జన

- రాజధానిలో పలు ప్రాంతాలను పరిశీలించినా స్పష్టతకు రాని అధికారులు
- మేడికొండూరు, తాడికొండ మండలాల మధ్య ఏర్పాటుకు కసరత్తు
- స్థల సేకరణపై కొనసాగుతున్న సర్వే

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి పరిధిలో నూతనంగా విమానాశ్రయం నిర్మాణానికి శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే విమానాశ్రయానికి అవసరమైన స్థలం ఎంపికపై అధికారులు స్పష్టతకు రాలేకపోతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయం అమరావతికి దగ్గరలో ఉన్నప్పటికీ రాజధాని నుంచి విజయవాడ మీదుగా గన్నవరం వెళ్లడానికి కనీసం గంటన్నరకు పైగా సమయం పడుతోందని, గన్నవరం వెళ్లడానికి ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని భావించిన ప్రభుత్వం అమరావతి పరిధిలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. రాజధాని పరిధిలో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమలకు చెందిన పారిశ్రామికవేత్తలు, విద్యా, వైద్య సంస్థల నిర్వాహకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు అమరావతికి సమీపంలో మరో విమానాశ్రయం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. రాజధానిలోని 29 గ్రామాలతోపాటు పరిసర ప్రాంతాల్లోని తాడికొండ, అమరావతి మండలాల్లో గల వివిధ గ్రామాలను అధికారులు ఇటీవల పరిశీలించారు. వీటిపై కేంద్ర విమానయాన సంస్థకు ప్రతిపాదనలు పంపారు. అయితే 29 గ్రామాల పరిధిలో విమానాశ్రయం ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక కాలేదు. అలాగే అమరావతి మండలంలోని కృష్ణా పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండటంతోపాటు కొండలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల ఇప్పటి వరకూ విమానయాన శాఖ అధికారులు అభ్యంతరాలు తెలిపారు. దీంతో స్థలం ఎంపికపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. తాడికొండలో కూడా కొండ ప్రాంతం ఎక్కువగా ఉండటం, కొండపై శివాలయం ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని కూడా ఎంపిక చేయటానికి విమానయాన సంస్థ అధికారులు సుముఖత చూపలేదు. ఓ దశలో తాడికొండలోని శివాలయం ఉన్న కొండ ఎత్తును తగ్గించేందుకు ఆలోచన చేసినప్పటికీ ఈ కొండపై శివాలయం ఉండటం వల్ల సెంటీ మెంటుగా ఆలయం జోలికి వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామం నుంచి పాములపాడు, రావెల, బండారుపల్లి గ్రామాల వరకు తాజాగా సర్వే జరుగుతున్నట్లు తెలిసింది. మేడికొండూరు, తాడికొండ మండలాల మధ్యలో 5 వేల ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం తాజాగా కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నూతన విమానాశ్రయం ఏర్పాటులో భాగంగానే రెండో విడత భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. విమానాశ్రయ స్థలం ఖరారు కాకపోవటంతో ఏయే ప్రాంతాల్లో రెండో విడత భూ సమీకరణ చేయాలన్న అంశంపై కూడా ప్రభుత్వ ఇంకా పూర్తిస్థాయిలో తుది నిర్ణయం తీసుకోలేదు. రెండో విడత భూ సమీకరణకు కొన్ని గ్రామాల వారు విముఖత చూపుతుండటంతో అవసరమైతే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సేకరణకు వెళ్లాలని ప్రభుత్వం సిఆర్‌డిఎ అధికారులకు సూచించింది.

యుటిఎఫ్ మాజీ నేత బసవయ్యకు పలువురు నివాళులు

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : యుటిఎఫ్ మాజీ నాయకులు దివి పెద బసవయ్య అంత్యక్రియలు శనివారం గన్నవరంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గన్నవరంలోని చంద్రిక అయోధ్య అపార్ట్మెంట్లోని బసవయ్య కుమారుడు మోహన్ కుమార్ ఇంటివద్ద బసవయ్య భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, టి.వి.లక్ష్మణస్వామి, గన్నవరం, ఉంగుటూరు మండలాల కార్యదర్శులు మల్లంపల్లి ఆంజనేయులు, అజ్మీర వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, అపార్ట్మెంట్ వ్యవస్థాపకులు గుర్రం నాని, అపార్ట్‌మెంట్ అధ్యక్షులు పిడికిటి రత్నప్రసాద్, సిపిఎం మండల నాయకులు మాగంటి సాంబశివరావు, షేక్ సలీం, స్థానిక నాయకులు ఎం.నాగేశ్వరావు, బాబావలి, పటాన్ సర్దార్, జి.ఉదయ భాస్కరరావు, బి.సుబ్బారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 186/2024
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
AND
Kota Yesupadam & Others
...Opponents
Notice to Opponents 2 & 5
1. Padavala Vijaya Bhaskar, S/o. Subrahmanyam, R/o. D. No. 19/338-5, Chinnapeta, Bethavolu, Gudivada, Krishna District.
(Opponent No. 2)
2. Inkollu Durga Prasad, S/o. Satyanarayana, R/o. D. No. 6-7, 6th ward, Vekanuru, Avanigadda Mandal, Krishna District.
(Opponent No. 5)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 10-10-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 10-10-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT::VIJAYAWADA
Arbitration Claim Petition No. 159/2023
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer, Tiruvuru Branch.
...Disputant
AND
Yarra Suresh Kumar & Others
...Opponents
Notice to Opponents 1 & 2
1. Yarra Suresh Kumar, S/o. Subramanyam, R/o. D. No. 7-114, Krishna Theater Center, Nadimi Tiruvuru, Tiruvuru, NTR District.
(Opponent No. 1)
2. Bantaram Vijay Shanthi, W/o. Chandra Sekhar, R/o. D. No. 6-159, Bose Bomma Center, Nadimi Tiruvuru, Tiruvuru, NTR District
(Opponent No. 2)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 10-10-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **10-10-2025** at **11-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 155/2023
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer, T. Sai Srinivas, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Syed Mothi Begum & Others
...Opponents
Notice to Opponents 1 to 4
1. Syed Mothi Begum, W/o. Faizuddin, R/o. D. No: 42-84-7, Block No. 24, Ajith Singh Nagar, Vijayawada, NTR District.
(Opponent No.1)
2. Syed Nazeer Ahmed, S/o. Ameeruddin, R/o. H. No. 222, C/1, Satyanarayanapuram Railway Colony, Near Railway Park, Satyanarayana puram, Vijayawada, NTR District.
(Opponent No.2)
3. Syed Naznee, W/o. Shaik Chan Basha, R/o. Flot. No. 103, Velagapudi Enclave, Gottipati Brahmaiah Street, Ayyappa Nagar, Vijayawada, NTR District.
(Opponent No.3)
4. Syed Faizuddin, S/o. Hussain, R/o. D. No: 42-84-7, Block No. 24, Ajith Singh Nagar, Vijayawada, NTR District.
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-10-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 10-10-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 158/2023
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Vijayawada Branch, Vijayawada.
...Disputant
AND
Tirukavalluri Santha Sree & Others
...Opponents
Notice to Opponent No. 4
1. Shaik Mahaboob Subhani, S/o. Dada, R/o. D. No. 1-3/18-24, Kamakoti Nagar, V.D. Puram, Vijayawada.
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 10-10-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada - 520010 on **10-10-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 153/2023
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer, Jaggayyapeta Branch.
...Disputant
AND
Bulbule Kishore Motisao & Others
...Opponents
Notice to Opponents 1 & 4
1. Bulbule Kishore Motisao, S/o. Motisao Bulbule, R/o. D. No. 8-103/4C, Ayyappa Nagar, Jaggayyapeta, NTR District.
(Opponent No. 1)
2. Mendhe Deorao Govindrao, S/o. Govinda Parasram, R/o. D. No. 8-103/3C, Ayyappa Nagar, Jaggayyapeta, NTR District.
(Opponent No. 4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 10-10-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **10-10-2025** at **11-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 83/2025
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
AND
Chillapalli Sridevi & Others
...Opponents
Notice to Opponents 1 to 3
1. Chillapalli Sridevi, W/o. Srinivasa Rao, R/o. H. No. 10-125, Sriram Nagar, Gannavaram, Krishna District.
(Opponent No. 1)
2. Chillapalli Monica Sruthi, D/o. Srinivasa Rao, R/o. H. No. 10-125, Sriram Nagar, Gannavaram, Krishna District.
(Opponent No. 2)
3. Chillapalli Srinivasa Rao, S/o. Venkateswara Rao, R/o. H. No. 10-125, Sriram Nagar, Gannavaram, Krishna District.
(Opponent No. 3)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-10-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **10-10-2025** at **11 30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 39/2025
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
AND
Kota Yesupadam & Others
...Opponents
Notice to Opponent No. 3
1. Padavala Vijaya Bhaskar, S/o. Subrahmanyam, R/o. D. No. 19/338-5, Chinnapeta, Bethavolu, Gudivada, Krishna District.
(Opponent No. 3)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 10-10-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **10-10-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY (AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), NTR (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539

ECET-2025 Spot Admissions - B Tech (Lateral Entry)

There are few vacancies for Institutional Spot Admissions for the year 2025-26.

Candidates who have not taken admission so far and desirous for admission in CIVIL, EEE, MECH, ECE, EVT, ECA, CSE, CSD, CSM, CIC, CBA courses, have to attend the institutional spot admissions at 10:00 AM on 07/10/2025 i.e, Tuesday at the college premises with all the original certificates. The seats will be allotted as per the norms of the Convener A.P-ECET-2025 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Sd/-
Date: 04/10/2025 ***Secretary & Correspondent***

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
TIRUVURU NAGARA PANCHAYAT
ROC No. 191-2/2016/E1 **Dt:03.10.2025.**
EXPRESSION OF INTEREST (EOI)
The Commissioner Tiruvuru Nagara Panchayat invites an expression of Interest from reputed consultants as a 3rd Party Quality Control Consultants for all type of civil & Electrical works taken up under various grants & Municipal general funds. The Intersted firms are requested to send their expression of Interest along with the financial offer and submit required documents to this office by 10.10.2025 up to 4:00 PM. Bids will be in two cover system cover A for Technical bid and cover B for Finacial bid. The bidder should submit cover A & cover B seperately clearly mentioning on top of the cover as cover A for technical bid and cover B for financial bid. The technical bid will be opened on 10.10.2025 at 5:00 PM the financial bid will be opened only those who qualify the technical bid as per RFP, The Consultants fullfilling the following criteria are requested collect RFP from the office of Com- missioner on are before 10.10.2025 up to 4:00 PM. Eligibility Criterion:
1. The firm ahould have minium 2 years experience as TP QC consultant.
2. Team leader of Project should have not less than 10 years of experience in TP QC.
3. The firm should have own lab for testing the quality of the development works.
4. The firm should be certified by ISO
The bidder can contact the Commissioner/Municipal Assistant Engineer for more details. Interested firms can collect RFP from 03.10.2025 onwards from 0/0 Tiruvuru Nagara Panchayat, Krishna Dist, The applicants should furnish a demand draft for Rs:5,000/- (Rupees in words Five thousand only) towards the cost of RFP document (NO-Refundable) drawn in favour of the Commissioner, Tiruvuru Nagara Panchayat.
సం/- కమీషనర్,
తిరువూరు నగరపంచాయతీ

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT ::VIJAYAWADA
Arbitration Claim Petition No. 95/2024
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, E. Naga Raju Patamata Branch, Vijayawada.
...Disputant
AND
Garla Venkata Ramana Reddy & Others
...Opponents
Notice to Opponents 1 to 6
1. Garla Venkata Ramana Reddy, S/o Govinda Reddy, R/o. D. No: Flat no: T-1, Jagadeep Apartment, Mogalrajupuram, Vijayawada, NTR District.
(Opponent No.1)
2. Gangula Yugandhar Reddy, S/o. Anantha Reddy, R/o. D . No: 1-5-1087/G-1, Jain Mandir Road, Kothapet, LB Nagar, Ranga Reddy District.
(Opponent No.2)
3. Gunjapally Surender Reddy, S/o. Narasimha Reddy, R/o. D. No: 3-5-215, Lakshmi Nagar, Picket, Secunderabad.
(Opponent No.3)
4. Chaganti Rama Krishna, S/o. Divadeenam, R/o. D . No: 6-02-104/F, Opp. Jammibanda Park, Gata, Khammam, Khammam District.
(Opponent No. 4)
5. Narasapurapu Srinivasu, S/o. Rangarao, R/o. D . No: 18-15/C, Opp. NRI Educational Institutions, Near Maseed, Gollapudi, Vijayawada, NTR District.
(Opponent No.5)
6. Bhavanasi Mathaiah, S/o Subba Rao, R/o. D . No: 4-21-8, Sai Baba Road, Chaitanyapuri, Rirstane, Guntur, Guntur District.
(Opponent No.6)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-10-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 10-10-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 154/2023
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer, T. Sai Srinivas, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Mutyalapalli Sarojini & Others
...Opponents
Notice to Opponents 1,2,3,5 & 6
1. Mutyalapalli Sarojini, W/o. Subba Rao, R/o. D. No: 614/D, Railway Quarters, Wynchipet, Vijayawada, NTR District.
(Opponent No.1)
2. Mutyalapalli Srinivasa Rao, S/o Subba Rao, R/o. D. No: 614/D, Railway Quarters, Wynchipet, Vijayawada, NTR District.
(Opponent No.2)
3. Mutyalapalli Jagannadham, S/o Subba Rao, R/o. D. No: 614/D, Railway Quarters, Wynchipet, Vijayawada, NTR District.
(Opponent No.3)
4. Rajamundary Satish Kumar, S/o. Satyanarayana, R/o. Q. No: 65, Type-II,Wagon Work Shop Colony, Guntupalli,Vijayawada, NTR District.
(Opponent No. 5)
5. Duggina Vijay, S/o. Uma Maheswara Rao,R/o. D. No: 11-22-6, Besides Bharathi X-Ray, RR Appa Rao Street, One Town, Vijayawada, NTR District.
(Opponent No.6)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-10-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 10-10-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 10-10-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే : కలెక్టర్

ప్రజాశక్తి-పామర్రు : విద్యార్థులను భావితరాలకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం సాయంత్రం పామర్రులోని పామర్రు మహిళా ప్రగతి కోచింగ్ సెంటర్ లో మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు జరుగుతున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఉత్తమ బోధనపై మెళకువలు బోధించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎలా ఎదగాలి, సబ్జెక్టుపై పట్టు సాధించడం, ఉపాధ్యాయులు విద్యార్థుల సంబంధం, వ్యక్తిగత, సంస్థాగత అభివృద్ధి తదితర అంశాల పట్ల బోధించి వారికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టును నేర్చుకోవడంలో ఉపాధ్యాయులు అప్డేట్ కావాలని, అందుకు ప్రత్యేకంగా సమయం కేటాయించాలని, నేర్చుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. మాతృభాష తెలుగు, ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తేనే విద్యార్థులకు ఉత్తమంగా బోధించగలరని చెబుతూ మొదట మాతృ భాషను సక్రమంగా నేర్పిస్తేనే పిల్లలు ఆంగ్ల భాష నేర్చుకోగలరని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీ సొంత పిల్లల్ని ప్రేమించినట్లే విద్యార్థులను ప్రేమించాలని తద్వారా, ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య మంచి సంబంధం ఏర్పడుతుందన్నారు. జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాధించిన గొప్ప వ్యక్తుల గురించి పిల్లలకు బోధిస్తూ స్ఫూర్తిదాయకమైన కథలతో వారిలో స్ఫూర్తిని నింపాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్‌కు అలవాటు పడిన, వినియోగించిన వారిని గుర్తించి అధికారుల దష్టికి తీసుకురావాలని, వారి జీవితాలను బాగు చేయడంలో బాధ్యత వహించాలని సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పీవీజే రామారావు, ప్రగతి విద్యాసంస్థల అధిపతి పూర్ణచంద్రరావు,పామర్రు మండల ప్రత్యేక అధికారి గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి,ఎంపీడీవో జ్యోతి, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంకరరావు

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-నాగాయలంక : 40 సంవత్సరాల టీచింగ్ అనుభవం కలిగిన హైదరాబాద్కు చెందిన ర్యాంక్ ఎడ్జ్ డైరెక్టర్ ఏఎన్ఎస్ శంకర్రావుచే తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఇంటర్మీడియట్ జూనియర్, సీనియర్ విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. ఇంటర్ , ఈ ఏ పి సెట్, జేఈఈ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకుమెళుకువలు, షార్ట్ కట్స్, నూటికి నూరు శాతం మార్కులు సాధించేందుకు అవసరమైన మెటీరియల్ అంద జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ, కెమిస్ట్రీ లెక్చరర్ పద్యాల రఘురామయ్య, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి పద్యాల నాగేశ్వరరావు మాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ ఇ. రామమూర్తి (ఎఫ్ ఎ సి) ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ ఆఫీస్ దగ్గర రామాలయం ఏరియా, గ్యాస్ కంపెనీ ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, శ్రీనగర్ కాలనీ మొత్తం, గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్పటల్ ఏరి యా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, మెయిన్ రోడ్ మొత్తం, బుద్ధవరం రోడ్డు, సుబ్బారావు నగర్ ప్రాంతాలలో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఎలుకపాడు భూబాధితుల నిరాహార దీక్ష

దీక్ష చేస్తున్న ఎలుకపాడు భూబాధితులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఎలుకపాడు గ్రామంలోని అసైన్మెంట్ భూమిని ఆన్లైన్ చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలను బాధితులు మళ్లీ ప్రారంభించారు. గతంలో 18 రోజుల దీక్ష అనంతరం అధికారుల హామీతో విరమణ చేసిన విషయం తెలిసిందే. వారి భూముల పటేలు భూమి రికార్డులు ఆన్‌లైన్‌లో చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని, నమ్మించి మోసం చేశారని శనివారం నుంచి మళ్లీ నిరాహారదీక్షలు బాధితులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు విరమించేది లేదని అన్నారు. ఈ నిరాహార దీక్షలో గ్రామ అసైన్మెంట్ కమిటీ సభ్యులు ఈ యాకోబు, దావీదు, శికామణి, సుగుణ రావు, మరియమ్మ, మేరిగ్రేషు, కమలమ్మ, అవ్వమ్మ, సుగు ణమ్మ, సుగుణ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఆటో డ్రైవర్ల సేవలో' ప్రారంభం

ర్యాలీ ప్రారంభిస్తున్న అవనిగడ్డ ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా నియోజకవర్గంలో 1302 మందికి రూ ఒకకోటి 95 లక్షల 35వేలు లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించారు. పెనుమూడి సాయి బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కాకిచొక్కా ధరించి స్కూల్ వద్ద నుంచి రెవెన్యూ హాల్ వరకు చేపట్టిన ఆటో ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రెవిన్యూ హాల్లో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, రవాణా శాఖ అధికారి లోకనాథ్ ప్రసాద్, తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవోలు మరియాదేవి, సుధా ప్రవీణ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. శనివారం గన్నవరంలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. నియోజకవర్గంలోని 2,470 మంది లబ్ధిదారులకు రూ. 3.70 కోట్ల చెక్కు అందజేశారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. తొలుత ఆటో నడుపుతూ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మ్లేయ రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే 1543 లబ్ధిదారులకు రెండు కోట్ల 31 లక్షల, 45వేల లబ్ధి చేకూరిందన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కూటమి నాయకులు దింట్యాల రాంబాబు, అంగడాల సతీష్, సాయన పుష్పవతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు సెంటర్‌లోని కిలారు అనిల్ ఎస్టేట్స్ లో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమం శనివారం నిర్వహించారు. వందలాది ఆటోలతో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ర్యాలీగా వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : స్థానిక మార్కెటింగ్ యార్డ్ ప్రాంగణంలో అభినందన సభ శనివారం జరిగింది. ఈ సభకు పామర్రు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో ఆటో డ్రైవర్లతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. రాష్ట్ర సాంస్కతిక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకష్ణ, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, కష్ణా జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు యార్డ్ చైర్మన్ జన్ బాబు పాల్గొన్నారు.

గుడివాడలో ఆటో నడుపుతున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

పామర్రులో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వర్ల

లైంగిక వేధింపులతో మహిళ ఆత్మహత్య

మృతురాలు వసంత

ప్రజాశక్తి-పామర్రు : లైంగిక వేధింపుల కారణంగా ఓ వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధి కొమరవోలులో శుక్రవారం జరిగింది. వివరాలలోకి వెళితే కొమర వోలుకు చెందిన మెరుగుమాల పవన్ అదే గ్రామానికి చెందిన వివాహిత మేడ పాటి వసంతను గత కొంత కాలంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని అభియోగాలు దాఖల య్యాయి. ఈ నేపథ్యంలో వసంత శుక్రవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే వసంతను హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె అక్కడ శనివారం తెల్లవారుజామున మృతిచెందింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మతురాలి భర్త మేడపాటి ప్రవీణ్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కాగా మృతికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ మృతురాలి బంధువులు గుడివాడ-పామర్రు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

నాగూర్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఎ రమేష్‌బాబు

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెం గ్రామానికి చెందిన సింగోతు నాగూర్ (60) శుక్రవారం వేట నిమిత్తం కాలువ దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారి పడిపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న అవనిగడ్డ ఎస్సై కే శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాద వశాత్తు కాలువలో పడి మరణించిన నాగూరు మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్ బాబుతో పాటు జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణచ పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైసీపీ నాయకులు నాయుడు శ్రీనివాసరావు తదితరులు నివాళు లర్పించారు.

ఉరుటూరులో చోరీ

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి ఉరుటూ రులో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగి లక్ష 50వేల రూపాయల సొత్తు అపహరణకు గురైంది. ఉరుటూరు గ్రామానికి చెందిన ముప్పుడి శివపార్వతి అనే వృద్ధు రాలు ఈనెల 1వ తేదీన ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ తీసుకుని నెల్లూరు జిల్లాలోని కావలిలో ఉంటున్న తన కుమార్తె ఇంటకు వెళ్ళింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించిన స్థానికులు ఆమెకు కబురు పెట్టారు. శివ పార్వతి కుమార్తెతో కలిసి ఇంటికి చేరుకొని పరిశీలించగా బీరువాలో ఉన్న 90 వేల రూపాయల నగదు 50 వేల రూపాయలు విలువ గల రెండు వస్తువులు పోయినట్లు గ్రహించి పామర్రు పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి రాజేంద్రప్రసాద్ తెలిపారు.

న్యాయవాదుల అర్హత పరీక్ష కేంద్రాన్ని విజయవాడకు కేటాయించాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ అర్హత పరీక్షా కేంద్రం రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రముఖ న్యాయవాది పులుసుగంటి ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఆల్ ఇండియా బార్ కౌన్సిల్లో అర్హత సాధించడం కోసం న్యాయవాదులంతా ఈ పరీక్ష రాయవలసి ఉంటుందని, ఈ పరీక్ష కేంద్రాలుగా కేవలం విశాఖపట్నం, తిరుపతిలను కేటాయించి రాజధాని అమరావతిని విస్మరించటం బాధాకరమని అన్నారు. ఈ ప్రాంతంలోని న్యాయవాదులు అర్హత పరీక్ష కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు వచ్చి అంత దూరం ప్రయాణించటం కష్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజయవాడకు సెంటర్ను కేటాయించి ఈ సంవత్సరం కేటాయించకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపైన స్పందించి ఆల్ ఇండియా బార్ కౌన్సిల్‌తో మాట్లాడి అమరావతిలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

చిట్టినగర్‌లో అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా చిట్టి నగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన అనేకమంది ప్రముఖులు దసరా రోజుల్లో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారని వివరించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకటరావు, కమిటీ సభ్యులు కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన సాంబశివరావు, పిళ్ళా విజయ్ కుమార్, బంక హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో చండీ హోమం

- దసరా విధులు నిర్వహించిన సిబ్బందికి సిపి అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దసరా ఉత్సవాల ముగింపులో భాగంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదాయ పద్ధతుల ప్రకారం పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. వన్‌టౌన్

పోలీసులు పోలీస్ స్టేషన్ ఆవరణలో దసరా ఉత్సవాలను 11 రోజులపాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అనంతరం శనివారం చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చండీ హోమంలో పాల్గొని పూర్ణాహుతిని సమర్పించి, ఈ ఏడాది దసరా మహోత్సవాలకు ముగింపు పలికారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలలో ఆధునాతన టెక్నాలజీ ద్వారా సి.సి.కెమెరాలు, డ్రోన్, ఫెషియల్ రికగ్నైజెషన్ కెమెరాలను ఉపయోగించి అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ బందోబస్తును విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రికి విచ్చేసిన యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. నవరాత్రులను విజయవంతం చేయడంలో సహకరించిన అందరికీ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ స్మృతివనం కాంట్రాక్ట్ కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి-విజయవాడ

పోలీసు అధికారుల బెదిరింపులు, హెచ్చరికలు, అడ్డంకులను సైతం లెక్క చేయకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం కాంట్రాక్ట్ కార్మికులు సిఐటియు అండతో శనివారం భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు, సిఐటియు నాయకులు ప్లేట్లు పట్టుకొని విజయవాడ బందర్ రోడ్డులోని స్మృతి వనం ప్రధాన గేటు పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 9 నెలలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బందర్ రోడ్డులోని స్మృతివనం ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అధికారులు, కాంట్రాక్టర్ స్పందించాలంటూ భిక్షాటన చేశారు. సూర్యారావుపేట సిఐ కార్మికులను, సిఐటియు నేతలను హెచ్చరిస్తూ భిక్షాటనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల హెచ్చరికలను లెక్క చేయకుండా కార్మికులను నిరసనను కొనసాగించారు. సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రకు 9 నెలల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు నేతృత్వంలో వినతిపత్రాలు ఇవ్వాలని కార్మికులు నిర్ణయించారు. అప్పటికీ స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఎ.పి.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి

బిక్షాటనను అడ్డుకుంటున్న పోలీసులు

యం.బాబురావు మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ జీతాలు, హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసులు అడ్డుకోనే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. రెండు రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా కాంట్రాక్టర్‌గానీ, అధికారులుగానీ స్పందించకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్టర్, అధికారుల చర్యల వల్ల కార్మికులు అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంబేద్కర్ స్మృతి వనం కాంట్రాక్ట్ కార్మికులకు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సోమేశ్వరరావు, అంబేద్కర్ స్మృతి మనం కాంట్రాక్ట్ కార్మికులు యం.సుజాత, పి.సునీత, పి.మేరీ, పి.విజయ్ కుమారి, యం.దీపిక, హరిత, కే.అనుష, కె.ధనలక్ష్మి, పి.సత్యవతి, సి.హెచ్ మల్లిక, మణెమ్మ, తేరుజమ్మ, ఎస్.కె జహీదా, దయమణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు తిరువూరు వాహిని ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి యువి.సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగులు దిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్.అశోక్ బాబు, నందిగామ ఉప విద్యాశాఖాధికారి ఎ.శ్యామసుందరరావు, కోర్స్ కో ఆర్డినేటర్స్‌గా ఎ.కొండూరు మండల విద్యా శాఖ అధికారి ఈలప్రోలు కేశవరావు, విస్సన్నపేట మండల విద్యా శాఖ అధికారి సుధాకర్ వ్యవహరించారు.

విపత్తు ఉపశమనం, సంరక్షణ కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వరదల వల్ల ప్రభావితమైన కస్టమర్లు, కమ్యూనిటీలకు సకాలంలో సహాయం అందించడానికి శామ్‌సంగ్ పంజాబ్‌లో తన ప్రత్యేక విపత్తు ఉపశమనం, సంరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకరణాలు, అత్యవసర కిట్‌లతో కూడిన సంరక్షణ శిబిరాల ద్వారా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో అవసరమైన గృహ సేవలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని జాగ్రత్తగా రూపొందించారని తెలిపారు.క్లిష్ట సమయాల్లో ప్రజలకు మద్దతు ఇవ్వడానికి శామ్‌సంగ్ ముందుకొచ్చిందని తెలిపారు. శామ్‌సంగ్ ఇప్పటికే తన కాంటాక్ట్ సెంటర్లు, సర్వీస్ సెంటర్ల ద్వారా సహాయం కోసం అభ్యర్థనలను స్వీకరించడం ప్రారంభించిందని పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భవానీలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఇంద్రకీలాద్రికి విచ్చేస్తున్న భవానీమాల విరమణదారుల రద్దీ కొనసాగుతుంది. భవానీ దీక్షదారులు మాల విరమణ నిమిత్తం ఇంద్రకీలాద్రికి భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. దీంతో శనివారం తెల్లవారుజామున 2 గంటల నుంచి అమ్మవారి దర్శనం కల్పించారు. యాత్రికులు, భవాని దీక్ష దారులు హోల్డింగ్ ఏరియా నుండి వినాయక టెంపుల్ మీదుగా ఘాట్ రోడ్ నుండి కొండపైకి చేరుతున్నారు.

సాయంత్రం హరతులకు దర్శనం ఆపే సమయానికి 1,27,996 మంది అమ్మవారిని దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు అంచనా. కనకదుర్గనగర్‌లోని మల్లికార్జున మహా మండపం దిగువున మాల విరమణ, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం నిమిత్తం ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు ఈవో శీనా నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. రద్దీకి తగ్గట్టు అన్న ప్రసాదం, లడ్డు ప్రసాదం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

మునేటిలో గల్లంతైన చిన్నారి మృతి

ప్రజాశక్త- కంచికచర్ల : కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామంలోని మునేటిలో గల్లంతైన చిన్నారి ఉప్పెల్లి కీర్తన (10) మృతదేహం శనివారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన కీర్తన దసరా సెలవులకు వేములపల్లి గ్రామంలో నాయనమ్మ ఇంటికి వచ్చింది... శుక్రవారంనాడు కీర్తన తన నాయనమ్మతో కలిసి బట్టలు ఉతికేందుకు గ్రామానికి సమీపంలో ఉన్న మున్నేటికి వెళ్లింది. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక జాలర్ల సాయంతో కీర్తన ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారి ఆచూకీ లభించకపోవడంతో శనివారం

ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టి సుమారు కిలో మీటరు దూరంలో ఇసుక లోతుల్లో చిక్కుకున్న చిన్నారి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కంచికచర్ల మండలం వేములపల్లి సమీపంలో గల మున్నేటిలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ తవ్వకాల వల్లే చిన్నారి మృతి చెందిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తవ్వకాలకు అనుమతులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ సబ్ జైలును శనివారం జిల్లా జడ్జి గోపి తనిఖీ చేశారు. కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జి గోపి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆర్ రామకృష్ణ నందిగామలో ఖైదీలతో ముఖాముఖి నిర్వహించారు. ఖైదీలకు అందుతున్న వసతుల గురించి తెలుసుకున్నారు. ఖైదీలందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 16వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు, నందిగామ సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి వందన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి తెలిపారు. తిరువూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌ను ఆదర్శవంతంగా నిలిపేందుకు కృషి

ప్రమాణస్వీకారం చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

● కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని దేశంలోని ఆదర్శవంతంగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎలాంటి స్వార్ధం లేకుండా సేవా దకృథంతో అంకితమైన సేవలను అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. 1859లో యుద్ధంలో గాయ పడిన సైనికుల పరిస్థితిని చూసి చలించిపోయిన స్విస్ వ్యాపారవేత్త జీన్ హెన్రీ డ్యూనంట్, మానవతా సేవకు రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం దాదాపు 170 సంవత్సరాల చరిత్ర కలిగిన రెడ్ క్రాస్ సొసైటీ, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల లోనూ తన విస్తరించి సేవలను అందిస్తోందని కొనియాడారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ అబ్జర్వర్ రామచంద్ర రాజు, జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ ప్యాట్రన్, వైఎస్ ప్యాట్రన్, జీవిత సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా నూతన ఛైర్మన్‌గా డాక్టర్ డి ఆర్ కె.ప్రసాద్

రెడ్ క్రాస్ కష్ణా జిల్లా నూతన ఛైర్మన్ గా స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమ కార్యకర్త డాక్టర్ దాసరి రామకృష్ణ ప్రసాద్ ను ఎంపిక చేయగా వైస్ చైర్మన్ సిర్విశెట్టి భాస్కర్, కమిటీ సభ్యులుగా బి. సుందర్ రామ్, మెహర్ ప్రసాద్, పి. సుకుమార్, ఎన్. లీలా బ్రహ్మేంద్ర, బి. శివ విష్ణు వర్ధన్, టి. వీరేంద్రనాథ్, బి. వెంకటేశ్వరరావు, బి. శంకర్నాద్, జె. శ్రీరామ్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా డాక్టర్ ఎం. సూర్య శేఖర్, డాక్టర్ ఎస్. శర్మిష్ఠ, పి. వెంకట సుబ్బారావు, జె.బాబురావులను నియమించారు.

కలెక్టర్, రెడ్ క్రాస్ నూతన ఛైర్మన్ డిఆర్ కె ప్రసాద్‌లతో కోడూరు రెడ్ క్రాస్ సభ్యులు

నూతన ఛైర్మన్ డాక్టర్ డి ఆర్ కె.ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి కోడూరు : కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన డి ఆర్ కే ప్రసాద్‌కు కోడూరు మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అభినందనలు తెలిపారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని కోడూరు మండలంలో రెడ్ క్రాస్ తరపున చేపడుతున్న కార్యక్రమాలు గురించి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి, నూతన ఛైర్మన్ ప్రసాద్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాసరావు, జీవితకాల సభ్యులు జొన్న రవిశంకర్, కొండవీటి సురేష్, రేపల్లె యోగ ప్రకాష్, గోన వేణుగోపాలరావు, జరుగు పోతురాజు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి సేవలో కేంద్ర సాహిత్య అకాడమీ సెక్రటరీ

ప్రజాశక్తి-మోపిదేవి : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ సెక్రెటరీ కృత్తివెంటి శ్రీనివాసరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. తొలిత స్వామి వారి ఆలయానికి చేరుకున్న కృత్తివెంటి శ్రీనివాసరావు దంపతులకు ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలుకగా స్వామివారి నాగపుటలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కత్తివెంటి శ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించారు. ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు శ్రీనివాసరావు దంపతులను సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అడవి శ్రీరామ్మూర్తి, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పుట్టినరోజు వేడుకలు శనివారం అట్టహాసంగా నిర్వహించారు. గన్నవరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో 50 కేజీల కేక్ కట్ చేయడం ద్వారా వేడుకలు ప్రారంభించారు. టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు యార్లగడ్డ వెంకట్రావ్ కు పుష్పగుచ్చాలు, శాలువలు అర్పించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసయ్య, గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసి మోహన్, గన్నవరం వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, బిబి గూడెం, చిక్కవరం సర్పంచ్‌లు బోయపాటి మురళీ క్రష్ణ, అన్నే లక్ష్మణరావు, గన్నవరం, బుద్దవరం పిఎసి ఎస్ మాజీ అధ్యక్షులు కాసర్నేని రంగబాబు పాల్గొన్నారు.

498 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 498 మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హెూమియో డాక్టర్ భవాని, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

మందులు అందిస్తున్న డాక్టర్

మాట్లాడుతున్న బండి రామకృష్ణ

అరిసేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌గా వన్నెంరెడ్డి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం లోని అరిసేపల్లి పి ఎ సి ఎస్ ఛైర్మన్ వన్నెంరెడ్డి శ్రీనివాస రవికుమార్ అభినంధన సభ శుక్రవారం రాత్రి అరిసేపల్లి బ్యాంక్ ఆవరణలో జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా పరపతి సంఘాలు పని చేయాలని అన్నారు. అనంతరం ఛైర్మన్ వన్నెంరెడ్డి శ్రీనివాస రవి కుమార్, సభ్యులు డివిఎస్ఆర్ ఎమ్ రాజు, గోవాడ వెంకటేశ్వరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, అమ్మిశెట్టి శివయ్య, కొక్కు లక్ష్మణ, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత దేవిగా దుర్గాదేవి

ప్రజాశక్తి-మొవ్వ: కూచిపూడిఅగ్రహారంలో రెండవ వార్డులో పసుమర్తి వారి బజారులో ఏలేశ్వరపు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా 13వ రోజైన శనివారం దుర్గాదేవి సంతోషిమాత దేవిగా దర్శనమిచ్చారు. శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంధాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్ ఆధ్వర్యంలో భవాని దీక్షలో భాగవతుల నాగమణి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకుడు సతీష్ కుమార్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా దుర్గాదేవిని 14వ రోజైనఆదివారం పంట కాల్వలో నిమజ్జనం చేయనున్నారు.

నగదు అందిస్తున్న దృశ్యం

మట్టిఖర్చులకు సాయం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం ఉల్లి పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘ సభ్యులు విశ్వనాధపల్లి కొండయ్య మృతిచెందారు. శనివారం పిఏసిఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠలరావు, సీఈవో మత్తి అర్జునరావులు కొండయ్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రీ మ్యాన్ కమిటీ బడే శ్రీనివాసరావు, విశ్వనాధపల్లి ప్రభుదాస్ ,సంఘ స్టాఫ్ అసిస్టెంట్ చీరాల నరసింహ మూర్తి ,సిబ్బంది పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శనివారం అనేకమంది భక్తులు దర్శించుకొని మొక్కుబడులను తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాదు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 23 మంది లబ్ధిదారులకు 20 ఒక లక్షల 90 వేల 737 ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బుద్ధప్రసాద్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి ప్రభుత్వం మొదటి నుండి ప్రాధాన్యతీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజక వర్గ యువ నాయకులు ఏఎంసీ ఛైర్మన్ కొల్లూ రీవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఆత్మగౌరవం, సమానత్వం సాధన, కులవివక్ష నిర్మూలన కోసం సమరశీల ఉద్యమాలకు కెవిపిఎస్ కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు బుర్రె రాజు పిలుపునిచ్చారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 28 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, మచిలీపట్నం రాజుపేటలో స్థానిక మండల కార్యదర్శి పేటేటి రాజు ఇంటిదగ్గర శనివారం కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం దళితుల సామాజిక వివక్షత నుండి కాపాడుకునేందుకు కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. జిల్లాలో అనేక మండలాల్లో కుల వివక్షతకు వ్యతిరేకంగా బాధితులకు న్యాయం చేయడం కోసం అనేక సందర్భాల్లో పోరాటాలు చేసిందన్నారు. మండల కార్యదర్శి పేటేటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల ఆనంద్ బెనర్జీ, నాయకులు వసంతరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం, టీ చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

ధర దిగజారు.. పెసర రైతు కుదేలు

ప్రజాశక్తి -వీరులపాడు : రైతులు పండించిన పెసర పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు కుదేలవుతున్నారు. ఆరు గాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తుండటంతో రైతులు ఆర్థికంగా చితికిపో తున్నారు. పంటను సాగు చేయాలంటేనే రైతులు వెనకంజవేసే పరిస్థితి నెల కొంది. తీరా పంట చేతికొచ్చిన తర్వాత గిట్టుబాటు ధరలు వస్తాయో రావోనన్న టెన్షన్‌లో రైతన్న కొట్టుమిట్టాడుతున్నాడు. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పెసర సాగు చేసే రైతులు ప్రకృతి వైపరీత్యాలతో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. మరోపక్క ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పెసలను కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. పెసర పంట ఇప్పటికే రైతుల నివాసాల్లో నిల్వ ఉంది. చేతికొచ్చిన పంట అమ్ముదాంటే ఒకపక్క ధర లేక, మరోపక్క ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో, ఇదే అదునుగా భావించిన మధ్య దళారులు రైతులను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. కనీసం మద్దతు ధర లేకపోవడంతో ప్రభుత్వంపై రైతులు మండిపడుతున్నారు. నందిగామ డివిజన్‌లోని నందిగామ, వీరులపాడు, చందర్లపాడు,

కంచికచర్ల మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున పెసర పంటను సాగుచేస్తుంటారు. కంచికచర్ల మండలంలో 4 వేల ఎకరాలు, నందిగామ మండలంలో 1500 ఎకరాలు, వీరులపాడు మండలంలో 2200 ఎకరాలు, చందర్లపాడు మండలంలో 1000 ఎకరాలు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్లో ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. గతంలో ఎకరానికి 6 నుండి 7 కింటాళ్ల దిగుబడి వస్తే ఈ ఏడాది ఎకరానికి మూడు కింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రకృతి వైపరీత్యాల వలన ఆశించిన దిగుబడి స్థాయిలో దిగుబడి రాలేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్లో సీజన్లో కింటా పెసర రూ.8768 వరకు పలికింది. ప్రస్తుతం సూపర్ డీలక్స్ పచ్చ పెసలు కింటా రూ.6 వేలకు కొనుగోలు చేస్తున్నారు. రంగు మారిన పెసలు కింటా రూ.2 వేల నుండి రూ.2500కు మించి కొనుగోలు చేయట్లేదని రైతులు తెలిపారు. గత ఏడాది సూపర్ డీలక్స్ పచ్చ పెసలు కింటాకు రూ.9 వేల నుండి రూ.9700లకు, రెండో రకం రూ.4500 నుండి రూ.6 వేలకు కొనుగోలు చేశారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పెసలకు కనీస మద్దతు ధర లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చౌటపల్లి గ్రామానికి చెందిన కంకణాల అప్పారావు పెసర పది ఎకరాలు సాగు చేశారు. ఈ ఏడాది ఎకరానికి మూడు కింటాల్ కూడా దిగుబడి రాలేదు వాపోయారు. మద్ద ధర లేకపోవడం వల్ల పెసలు అమ్ముకోలేక ఇంటి వద్ద నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన కోరుకుంటున్నారు చౌటపల్లి గ్రామానికి చెందిన మరో రైతు కొండవీటి విజ్ఞేశ్వర ఈ ఏడాది పెసర 40 ఎకరాల వరకు కౌలుకు తీసుకొని సాగు చేశారు. దిగుబడి తగ్గిందని, కనీసం మద్దతు లేకపోతే పెట్టిన పెట్టుబడి కూడా రాదని, ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

రేపు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని అక్టోబర్ 6వ తేదీ సోమవారం యథావిధిగా నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : సిఎం సహాయనిధి చెక్కులను నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అనా రోగ్యానికి గురైన 47 మంది ఎమ్మెల్యే సౌమ్య సిఫారుసు మేరకు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో దాఖలు చేసుకున్న దరఖాస్తుల మేరకు మొత్తం రూ.19,54,656 విలువైన చెక్కులను ఎమ్మెల్యే సౌమ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం రూ.77261 విరాళంగా అందజేశారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన గుత్తా ప్రభాకర్ రావు, ప్రతిమాదేవి దంపతులు రూ.25,116, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నామేపల్లి వెంకట సుబ్బారావు, సుజాత దంపతులు రూ.25,116 విరాళంగా అందజేశారు. మరికొందరు విరాళాలు అందజేశారని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్, ఆలయ సహాయ కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు.

పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విద్యా, ఆర్థిక రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట పట్టణంలోని టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల ఫ్యాప్టో కమిటీ ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఫ్యాప్టో నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ఇంతవరకు పిఆర్‌సి కమిటీని నియమించలేదని, కనీసం ఐఆర్ కూడా ప్రకటించలేదని తెలిపారు. తక్షణమే పిఆర్‌సి కమిటీని నియమించాలని, 30 శాతం ఐఆర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో నాయకులు టివిఎల్ నరసింహారావు ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని, యాప్‌ల భారం తగ్గించాలని, స్వేచ్ఛగా బోధన చేసే వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 7న విజయవాడలోని ధర్నా చౌక్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫ్యాప్టో ధర్నాలో ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు అల్లిక నరసింహారావు, జె సుధానంద్, జి రవికుమార్, జి పల్లవి, కె రాజేంద్ర, ఎ నరసింహారావు, పి ఆనంద్, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: పశ్చిమ ఇబ్రహీంపట్నంలో గ్యార్వీ షరీఫ్ పండగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసే ఆజం చిహ్నమైన జెండాను ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. పండుగ సందర్భంగా మసీదు వద్ద భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ కోశాధికారి కరీముల్లా, హసన్ అహ్మద్, షేక్ దావూద్, షేక్ గోరే, అలీ ఖాన్, కరిముల్లా ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్సుల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

సమయపాలన లేని ఆర్‌టిసి బస్సులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గంటల తరబడి బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రం నుంచి విజయవాడకు ఉదయం - రాత్రి బస్సు సర్వీసుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో విస్సన్నపేట నుంచి రెడ్డిగూడెం మీదుగా మైలవరం వరకు ఉదయం 6 - 7 గంటల మధ్య ఒక బస్సు సర్వీసు ఉండేది. దాంతో ఉదయాన్నే విజయవాడ, మైలవరం, కొండపల్లి, ఇబ్రహీంపట్నం వరకు ఆస్పత్రికి, కాలేజీలకు, రోజువారి పనులకు వెళ్లే వారికి సౌకర్యంగా ఉండి సకాలంలో గమ్యస్థానానికి చేరుకునేవారు. అలాగే, మైలవరం నుంచి రెడ్డిగూడెం మీదుగా విస్సన్నపేట వరకు రాత్రి 10 గంటలకు బస్సు సౌకర్యం ఉండేది. కానీ ఆ సర్వీసులు నిలిపి వేయడం వలన ఉదయం 9 గంటల వరకు బస్సు సర్వీసు లేదు. దీంతో విజయవాడ వెళ్లాలంటే మధ్యాహ్నం సమయం అవుతుంది. అలాగే విజయవాడ నుండి మైలవరం మీదుగా రెడ్డిగూడెం రావాలంటే రాత్రి 7 గంటలు దాటితే బస్సు సర్వీసు లేదు. దీంతో వైద్యం కోసం దూరప్రాంతానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి బస్సులు లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి విస్సన్నపేట వయా రెడ్డిగూడెం నుంచి మైలవరం వరకు ఉదయం 7 గంటలకు ఒక సర్వీసు, మైలవరం నుంచి రెడ్డిగూడెం మీదుగా విస్సన్నపేట వరకు రాత్రి 8 గంటలకు ఒక బస్సు నడిచేటందుకు ఆర్‌టిసి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జగ్గయ్యపేట సబ్ జైలు తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి శనివారం జగ్గయ్యపేట సబ్ జైలును సందర్శించారు. సబ్ జైల్ నిర్వహణ, ఖైదీలకు అందుతున్న సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ.. జగ్గయ్యపేట సబ్ కోర్ట్ దస్త్రంపై హైకోర్టు త్వరితగతిన ఉత్తర్వులు వెలువరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కెవి రామకృష్ణయ్య, జగ్గయ్యపేట న్యాయమూర్తి ఎ హిమబిందు, కోర్ట్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షునిగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి-వత్సవాయి

వైసిపి రైతు విభాగం పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులుగా పిడికిటి కోటేశ్వరరావు, అనిగండ్లపాడు గ్రామ అధ్యక్షులుగా వున్నం శ్రీనివాసరావు నియమితులయ్యారు. అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బోశెట్టి జ్యోతి బ్రహ్మం నివాసంలో పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు అధ్యక్షతన వైసిపి గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా పదవులు పొందినవారు కార్యకర్తలతో మమేకమవుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

ర్యాలీలతో ఆటో డ్రైవర్ల సంబరాలు

మైలవరం : 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ర్యాలీలతో సంబరాలు చేసుకున్నారు. కూటమి నేతలు ఆటో డ్రైవర్ల అవతారమెత్తి ర్యాలీలో పాల్గొన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఆటో డ్రైవర్లకు రూ.4.08 కోట్లు లబ్ధి చేకూరిందని శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి కృతజ్ఞతలు తెలుపుతూ మైలవరంలో శనివారం ఆర్‌టిసి బస్టాండ్ నుంచి నూజివీడు రోడ్డు వరకు ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్థిక సహాయాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **నందిగామ :** నందిగామ పట్టణంలో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ నందిగామ

నందిగామలో ఆటో డ్రైవర్లకు చెక్కులు పంపిణీ చేస్తున్న సౌమ్య

మైలవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాద్

నియోజకవర్గంలో మొత్తం 2,511 మంది లబ్ధిదారులకు నేరుగా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలలో జమ చేయడం జరిగినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుపేట నుండి పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వరకు ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆటో డ్రైవర్లు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారు 1341 ఆటో డ్రైవర్లకు వారి ఖాతాల్లో సుమారుగా రూ.2,01,15000 ప్రభుత్వం జమ చేసిందన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ప్రజాసమస్యలు పరిష్కరించడంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంవహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు పేర్కొన్నారు. మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్‌లో శనివారం మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్ , డివిజన్ సచివాలయ సిబ్బంది తో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లా డుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలను ప్రజ లకు చేరువచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజల నుండి ఎవరైనా సచివాలయ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదులు వస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటా మన్నారు. డివిజన్లో డ్రైనేజీలు ఎక్కువగా ఉన్నందున దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమల మందు డ్రైనేజీ లలో పిచికారి చేయించాలని స్థానికులు కమిషనర్‌ను కోరారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే అమలు చేయాలను కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కె రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉయ్యూరులో శ్రామిక భవనం కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమిం చాలని, 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఎ లను విడుదల చేయాలని, ఏకీకత సర్వీసు రూల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి పదోన్నతుల మార్గం సరి చేయాలని డిమాండ్ చేశారు. పి ఇమ్మానుయేల్, బి లం కేష్, సురేష్, లక్ష్మణరావు, పి సాంబశివరావు, శ్రీధర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ :** ఈ నెల ఏడవ తారీఖున విజయవాడ ధర్నా చౌక్‌లో జరగబోవు చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ మొవ్వ లోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరపత్రాలు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి.శివకోటేశ్వరరావు, ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు బాగు చేయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మండల సిపిఎం నాయకులు బొల్ల వెంకటేశ్వరరావు అన్నారు. పమిడిముక్కల మండలంలోని మంటాడలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మండలంలోని అగ్నిప్రరు, మేడూరు, లంకపల్లిలతలో రోడ్లు సరిగ్గా లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నా రన్నారు. అలాగే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులు, కౌలు రైతులకు బ్యాంకుల్లో రుణాలు అందించాలని కోరారు.

ప్రజారోగ్య పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ఛాంబర్ లో పట్టణ ప్రాంతాల్లో ప్రజారోగ్య, ఇంజనీరింగ్ పనుల పురోగతిపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు పెడన పట్టణ ప్రాంతాల్లో 10 ఆరోగ్య కేంద్రాలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు మచిలీపట్నం ఉయ్యూరు పెడనలలో ఒక్కొక్కటి చొప్పున ఆరోగ్య కేంద్రాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 7 కేంద్రాల లో కొన్ని వివిధ దశలలో నిర్మాణంలో ఉండగా గుడివాడలో ఒక కేంద్రం టెండర్ల దశలో ఉందన్నారు. మచిలీపట్నంలోని నారాయణపురంలో స్థలం త్వరిత గతిన ఎంపిక చేయాలన్నారు.మిగిలినవన్నీ సత్వరమే పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాడిగడప మునిసిపాలిటీలో కానూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించుటకు ప్రత్యామ్నాయ స్థలాన్ని వెంటనే గుర్తించాలన్నారు. అమత్ 2.0 పథకం కింద మచిలీపట్నం గుడివాడ పెడన తాడిగడప మున్సిపాలిటీలలో 181.31 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివద్ధి పనులకు సంబం ధించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను చేపట్టాలన్నారు. భూగర్భ మురికినీటి వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి తాగునీటి పైపులతో కలవకుండా చూడాలని, ఎక్కడ వైపుల లీకేజీ ఉండరాదని కాంట్రాక్టర్లు వాటిని సరిగా నిర్మిస్తున్నారా లేదా సచివాలయ సౌకర్యాల కార్యదర్శి బాధ్యతగా చూసుకోవా లన్నారు. మచిలీపట్నంలో ఇంక మిగిలిపోయిన 30 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థ పదార్థాల చెత్తగుట్టలను కూడా తొలగిం చేందుకు సత్వరమే తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం గుడివాడ తాడిగడప ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్ రావు, నజీర్, రామారావు, ప్రజారోగ్య శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డి ఈ ప్రవీణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

పాతఎడ్ల లంకలో వరద పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల కృష్ణా నదికి సంభవించిన భారీ వరదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామాన్ని వైసీపీ యువనేత బడే గౌతం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితులను పరామర్శించి విలేకరులతో మాట్లాడారు. వరద ప్రవాహానికి గురై కష్ణా నది కోతకు గురై గ్రామం నదీ గర్భంలో కలిసిపోతూ ఉండటంతో అక్కడ నివాసం ఉండడం శ్రేయస్కరం కాదని ఎడ్లలంక గ్రామస్తులు భావిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి వెంటనే అవనిగడ్డ ప్రాంతంలో వారికి నివేశన స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం జరిపి ఆదుకోవాలని కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సమస్య తీవ్రత పట్ల వెంటనే స్పందించి ఎడ్ల లంక గ్రామస్తుల ఆవేదనను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి వారికి వెంటనే న్యాయం జరిగేలా చూడాలని గౌతం డిమాండ్ చేశారు.

వరద పరిశీలిస్తున్న బడే గౌతం

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : వరద బాధిత రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవి వి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్ణానది పరివాహక ప్రాంతమైన చల్లపల్లి ఘంటసాల మండలాల్లో ఆదివారం రైతు సంఘం నాయకులు పర్యటించారు. కృష్ణా బ్యారేజ్ నుండి 7 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో వివిధ రకాల వాణిజ్య పంటలు రైతులు నష్టపో యారని వివరించారు. రాజకీయులక ీతీతంగా పంట నష్టాన్ని అంచనాలు తయారు చేయాలని అధికారులను కోరారు. పసుపు కందపంటలకు విత్తనాలకే లక్షన్నర రూపాయలు ఖర్చు అయిందని, ఎరువులు క్రిమిసంహారిక మందులకు అదనంగా మరో 50 వేల రూపాయలు ఖర్చు అయిందని వివరించారు. ప్రస్తుతం అందిస్తున్న నష్టాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, అడ్డాడ ప్రసాద్, వేమూరి రక్తగిరి తదితర నాయకులు ఉన్నారు.

పాడైన పంటలు పరిశీలిస్తున్న నాయకులు

ఈలచెట్లదిబ్బలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నాగాయలంక : మండల పరిధిలోని కృష్ణానది దీవి గ్రామమైన ఈలచెట్లదిబ్బ గ్రామానికి వరద నీటి ఎత్తి పోతల పథకాన్ని ఏర్పాటు చేయాలని ఈలచెట్లదిబ్బ నీటి వినియోగ దారుల సంఘం అధ్యక్షుడు అవని గడ్డ వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన నాగాయల ంకలో ఆయన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గ్రామానికి బాపట్ల జిల్లా, రాజు కాలువ వద్ద ఉన్న ఎత్తిపోతాల పథకం నుంచి పైపు లైన్ ద్వారా తాగు, సాగు నీరు సరఫరా జరుగుతోం దన్నారు. ఈ కాలువ ద్వారా వచ్చే నీరు లంకెవెనిదిబ్బ తదితర గ్రామాల ప్రజలు వ్యవసాయానికి వినియో గిస్తుందటం వలన ఈలచెట్ల దిబ్బ గ్రామ ప్రజల అవస రాలకు సరిపడ నీరు సరఫరా కావడం లేదన్నారు. దీంతో ఈలచెట్లదిబ్బ గ్రామ ప్రజలు తాగునీటికి సైతం తీవ్ర ఇబ్బందిని ఎదుర్కుం టున్నారని చెప్పారు. కృష్ణానదికి తర చు వరదలు వస్తుండటం వలన వరద నీటిని ఎత్తిపోతల పథకం ఏర్పాటు ద్వారా తొడుకుని గ్రామస్తుల అవస రాలకు అనుగుణంగా వినియోగిం చుకోవచ్చునన్నారు.

ఎస్‌సి పథకాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ శనివారం కృష్ణా జిల్లా కేంద్ర మైన మచిలీపట్నంలో అధికా రికంగా పర్యటించారు. నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఎస్‌సి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విచారించారు. అనంతరం కలెక్టరేట్లోని ఎస్.సి. సేవా సహకార సంస్థ కార్యాలయాన్ని సందర్శించి సంస్థ సిబ్బందితో సమావేశమై జిల్లాలో నడుస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్ డి సి వసూళ్లు, వాణిజ్య సముదాయాలు, భూమి కొనుగోలు పథకం తదితర పథకాల కార్యకలాపాలు, పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట మాల సంక్షేమ సంస్థ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఈవో సెల్వి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ బందరులోని జనసేన పార్టీ ఇన్చార్జి ఉమ్మడి కష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ స్వగృహంలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇరువురు నేతలు పరస్పర అభినందనలు తెలుపుకుంటూ జనసేన పార్టీ మచిలీపట్నం లో అభివద్ధి, కూటమి ప్రభుత్వ పాలనపై చర్చించుకున్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవలచౌదరి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, దగాని సుబ్బారావు, డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న విజయ్ కుమార్

ఎంవి కృష్ణారావు శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎంవి కృష్ణారావు శత జయంతి వేడుకల్లో భాగంగా కోడూరు మండలం వి కొత్తపాలెం గ్రామానికి చెందిన కూటమి నాయకులు నివాళులర్పించారు. శనివారం రాజీవ్ సెంటర్లోని ఎంవి కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, వీ కొత్తపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు రేపల్లె పిచ్చేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్రరావు, ఎలవర్తి వెంకటేశ్వరరావు, భూపతి అశోక్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తయి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని టిడిపి నాయ కులు ఎలమంచిలి శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన పమిడిముక్కల మండలం లోని గురజాడ గ్రామంలో మాట్లాడుతూ భూముల రీ సర్వే ద్వారా రైతుల భూములు వారికి చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఆటో వర్కర్లకు ప్రభుత్వం 15 వేల రూపాయలు సంవత్సరానికి అందజేస్తోందని, అన్ని రకాల పింఛన్లను ప్రభుత్వం పెంచిందన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ,తాగునీరు, కరెంటు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

కుల వివక్ష ఇంకెంత కాలం?

సమాజంలో వేళ్లానుకుపోయిన కుల వ్యవస్థ వ్యక్తుల మధ్య ఉన్నత, తక్కువ భేదాన్ని సృష్టించి సమాజాన్ని విభజిస్తోంది. సమాజం పారిశ్రామిక విప్లవాన్ని దాటి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ (కృత్రిమ మేథ) దిశగా పయనిస్తున్న తరుణంలోనూ అస్పృశ్యత కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. కొద్ది రోజుల క్రితం కృష్ణా జిల్లా పెడన మండలం నందిగామలో చోటు చేసుకున్న ఘటన కుల వివక్ష ఎంత దారుణంగా ఉంటుందో చాటుతోంది. గ్రామంలో ఏడు శ్మశానవాటికలున్నా కుల పట్టింపులతో మరణించిన వ్యక్తి అంత్యక్రియలకు ఇతర కులస్తులు తమ శ్మశానవాటికల్లో అనుమతించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సామాజిక వివక్షతకు గురవుతున్న తరగతులకు గ్రామాల్లో శ్మశానవాటికలకు భూములు కేటాయించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది.

కృష్ణా జిల్లా పెడన మండలం నందిగామకు చెందిన ఈగా రాంబాబు (75) కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఎస్‌టి తరగతికి చెందిన మృతుని కులస్తులకు ఆ గ్రామంలో శ్మశానవాటిక లేదు. దహన సంస్కారాలు ఎక్కడ చేయాలనే సమస్య బాధిత కుటుంబానికి ఎదురైంది. గ్రామంలో ఇతర కులాలకు ఏడు శ్మశానవాటికలున్నా ఎవరూ అనుమతించకపోవడంతో రాంబాబు మృతదేహాన్ని ఒక రోజు ఇంటి వద్దే ఉంచాల్సి వచ్చింది. అధికారుల చొరవతో వృద్ధుని అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇటువంటి ఘటనలు దు:ఖసాగరంలో ఉన్న మరణించిన వ్యక్తి కుటుంబాలను మానసికంగా మరింత కుంగుబాటుకు గురిచేస్తోంది.

వీక్షణం

శ్మశానవాటికలకు భూ కేటాయింపులేవీ

సామాజికంగా వివక్షతకు గురవుతున్న తరగతులకు శ్మశానవాటికల కోసం భూ కేటాయింపులు చేయడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. నందిగామలోని ఎస్‌టి తరగతులకు దావోజీపాలెం రోడ్డులో శ్మశానవాటికను కేటాయించేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా దీని సరిహద్దులో భూమి యజమానులు వ్యతిరేకించారు. దీంతో ఆ గ్రామానికి చెందిన ఓ రైతు ముందుకొచ్చి తమ పంట భూమి పక్కగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవాలని సూచించడంతో సమస్య పరిష్కారమైంది. అయితే, తరచూ సమస్య తలెత్తకుండా ఈ గ్రామంలో నివసించే ఎస్‌టి కులస్తులకు ప్రత్యేక శ్మశాన వాటిక కేటాయించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతి పత్రం సమర్పించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. పారిశ్రామిక పార్కులకు వేల ఎకరాల భూములను కేటాయిస్తున్న ప్రభుత్వాలు అంత్యక్రియలకు అవసరమైన శ్మశాన వాటికలకు భూములు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 70 గ్రామాల్లో శ్మశానవాటికలకు భూములు కేటాయించాలని దళిత, ఎస్‌టి తరగతులు సుదీర్ఘకాలంగా కోరుతున్నా సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. నందిగామ ఘటన తర్వాత ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఆయా తరగతులకు శ్మశాన వాటికలకు ప్రభుత్వం భూములు కేటాయించాల్సి ఉంది.

డిఎస్‌ఆర్‌వి ప్రసాద్

8న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 8న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. గత నెల 16న నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సింగ్‌నగర్ న్యూ ఆర్‌ఆర్‌పేటలో విజృంభించిన డయేరియా కారణంగా అర్ధాంతరంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత దసరా ఉత్సవాలు రావడంతో కౌన్సిల్ జరగలేదు. దాదాపు మూడు వారాల తరువాత ఈ నెల 8న సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు విఎంసి సెక్రటరీ సెల్ విభాగం నుంచి కార్పొరేటర్లకు సమాచారం పంపించడంతోపాటు అజెండా మొత్తాన్ని అందజేశారు. సభ్యులు పెట్టిన 126 ప్రతిపాదనలతో ప్రధాన అజెండాతోపాటు 127వ అంశం నుంచి 159వ అంశం వరకు సెక్షన్ 88 (జె) ననుసరించి సప్లమెంటరీ ఎజెండాను సైతం సభ్యులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఎజెండాపై కౌన్సిల్‌లో సభ్యులడిగే అంశాలపై చెప్పాల్సిన సమాధానాలు, కౌన్సిల్ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించేందుకు ఈ నెల 7వ తేదీన అజెండా అంశాలపై అధికారులతో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే నగర కమిషనర్ కూడా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కౌన్సిల్ సమావేశంలో ఎజెండా అంశాలపై సమాధానాలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

పారిశుధ్య నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రం, పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు, జిఎస్ రాజు రోడ్డు, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకోట్లు సెంటర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం ప్రాంతాల్లో ఆయన పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి సమస్యలు తెరత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రైన్‌లలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా తొలగించాలని ఆదేశించారు.

దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న

ప్రజాశక్తి - విజయవాడసిటీ : ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి ప్రద్యుమ్న తమ కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. శనివారం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన ప్రద్యుమ్నకు దుర్గగుడి ఈవో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల విజయవంతంగా ముగిసిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల గురించి దుర్గగుడి ఇఒ వివరించారు. దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు ఈవోను ప్రద్యుమ్న అభినందించారు.

చేతులు కలిపి... ప్రాణం నిలిపారు

- అపస్మారక స్థితిలో ఉన్న మహిళకు ప్రాణం పోసిన అధికారులు

ప్రజాశక్తి-విజయవాడ

వైద్య, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల సత్వర స్పందనతో ఓ మహిళ ప్రాణాలు నిలిచాయి. హోదాలను పక్కనపెట్టి బాధితురాలి కాళ్లు పట్టుకొని చేసిన చికిత్స ఆమెకు పునర్జన్మను ప్రసాదించింది. ముఖ్యమంత్రి పాల్గొన్న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం సభలో జరిగిన ఈ సంఘటన అధికారుల సేవా దృక్పథానికి సజీవ తార్కాణంగా నిలుస్తోంది. విజయవాడ వాంబే కాలనీ ఎఎస్ నగర్‌కు చెందిన గట్టి నాగజ్యోతి శనివారం జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" సభకు హాజరైంది. శాశ్వత మానసిక వైకల్యం (మెంటల్ రిటార్డేషన్) ఉన్న తన ఐదు సంవత్సరాల కుమార్తెకు ప్రభుత్వ సాయం కోసం వచ్చిన ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ఆమెను గమనించిన విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్వయంగా వెళ్లి అంబులెన్స్‌ను తీసుకొచ్చారు. అక్కడే ఉన్న పోలీస్ డిప్యూటీ కమిషనర్ కెజివి సరిత ఆమెను ఒడిసి పట్టుకున్నారు. తన కాళ్ళను చాపి చేతులతో రాపిడి కలుగజేశారు. దీన్ని గమనించిన ఎన్‌టిఆర్ జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ సుహాసిని హుటాహుటిన బాధితురాలి వద్దకు వచ్చారు. నాగజ్యోతి నాడి కొట్టుకోవడం లేదని, పరిస్థితి విషమంగా ఉందని గ్రహించారు. బాధితురాలు సెరిబ్రల్ ఎనాక్సియా (మెదడుకు ఆక్సిజన్ అందకపోవటం)కు గురైందని గుర్తించి తక్షణమే ఆమె కాళ్ళను తన భుజంపై ఉంచుకొని మెదడుకు రక్తప్రసరణ జరిగేలా చేశారు. ఈ చర్య వల్ల బాధితురాలిలో నాడీ స్పందనలు మొదలయ్యాయి. వెంటనే ఆమెను అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నాగజ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. నాగజ్యోతికి పునర్జన్మ ప్రసాదించిన ఉన్నతాధికారులను ప్రజలు, అధికారులు ప్రశంసిస్తున్నారు. శాశ్వత మానసిక వైకల్యం ఉన్న తన ఐదేళ్ల చిన్నారిని ప్రభుత్వం ఆదుకోవాలని నాగజ్యోతి కోరుతున్నారు.

అసస్మారస్థితికి గురైన మహిళ

6న ఎక్సైజ్ వాహనాలకు వేలం

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పరిధిలోని వివిధ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 6న వేలం పాట నిర్వహిస్తున్నట్లు నందిగామ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు నందిగామలో వివిధ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు దరఖాస్తు రుసుము కింద రూ.2 వేలు నగదు ముందుగానే జమ చేయాలని తెలిపారు. పాడుకున్నవారు వాహనం వేలంపాట రుసుము మొత్తం 18 శాతం జిఎస్‌టితో వేలమైన వెంటనే అదే రోజు చలానా చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 995036522, 9440902 458 నెంబర్‌లను సంప్రదించాలని ఆయన కోరారు.

శామ్‌సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి ఎం.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అతిపెద్ద షాపింగ్ ఈవెంట్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలకు కృత్రిమ మేధస్సు (ఏఐ) శక్తిని అనుభవించాల్సిందిగా ఆహ్వానిస్తోందన్నారు. శామ్‌సంగ్ విస్తృత ఎఐ ఆధారిత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, స్మార్ట్‌ఫోన్‌లు, మానిటర్లు, సౌండ్ పరికరాలు, మరిన్నింటిలో ప్రత్యేకమైన పండుగ ఆఫర్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. జిఎస్‌టి తగ్గింపు తరువాత కొత్త ధరలు ఇప్పుడు ఏసీలు, టీవీలలో కూడా లభ్యమవుతున్నా యన్నారు. వివరాలకు దగ్గరలోని శామ్‌సంగ్ స్టోర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

మానసిక వత్తిడిని తట్టుకునేలా ఆరోగ్య సేవలు అవసరం

డాక్టర్ సమరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర మానసిక వత్తిడిని ఎదుర్కొంటారని, ఇటువంటి పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని ప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరం పేర్కొన్నారు. ఈనెల 4 నుండి 10వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డి.రవికుమార్ అధ్యక్షతన శనివారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సమరం "విపత్తులు, అత్యవసర పరిస్థితులలో మానసిక ఆరోగ్యం సేవలు" అంశంపై మాట్లాడారు. విపత్తులు, యుద్ధాలు, సామాజిక అశాంతికి గురైన ప్రజలలో భయం, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, కుటుంబ సభ్యులను కోల్పోవడం వంటి మానసిక బాధలు ఆ వ్యక్తుల జీవితంపై పూర్తిగా ప్రభావితం చూపుతాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఐదుగురిలో ఒకరు (22శాతం) తీవ్రమైన మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు సర్వేలో తేలిందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యాన్ని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో భాగం చేయడం, సైకో సోషల్ సపోర్టు సేవలను బలోపేతం చేయడం, మందులు, నిపుణులు, సేవా కేంద్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం, పిల్లలు, మహిళలు, వద్ధులు, వికలాంగులు వంటి బలహీన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిందన్నారు. విపత్తుల సమయంలో వ్యక్తుల మానసిక బలం నిలబెట్టడంతోనే స్థిరమైన పునరుద్ధరణ సాధ్యమవుతుందని డాక్టర్ సమరం పునరుద్ఘాటించారు.

మాట్లాడుతున్న డాక్టర్ జి.సమరం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.